క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



ఆర్థికసాయం చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని భీంనగర్‌కు చెందిన గాయక్‌వాడ్ రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ పాఠశాల 2004- 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ. 35 వేలు ఆర్థికసాయం అందించారు. రాజు అకాల మరణం బాధకరమన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పరత్‌వాగ్ దత్త, సావంత్ రాజువర్ధన్, హన్మంత్, మీర్జా ఇఫ్రాజ్‌బేగ్, సలీం, వావల్‌కర్ జైపాల్, సర్వదే బాలాజీ, అసిఫ్, మదన్, పరమేశ్వర్, ఉషన్న, నాగరాజ్ పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

ఇచ్చోడ: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యనంద్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల పరిషత్ ఎన్నికలకు సంబధించిన డ్రాఫ్ట్ ఓటరు జాబితా సంబధిత ప్రాదేశిక నియోజవర్గ నోటీసు బోర్డుల మీద ప్రచురించినట్లు తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

నిధులు మంజూరు చేయాలి

బోథ్: మండల కేంద్రంలో వంజరి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వంజరి సంఘ సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్, భవన నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో ఆదివారం బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ మాట్లాడుతూ.. జీఎస్టీ పేద మధ్య తరగతి ప్రజలకి ఎంతో మేలు చేసే విధంగా ఉందన్నారు. అలాగే ఎల్ఐసీ, వ్యవసాయదారులకు ఎంతో మేలు చేసిన నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బింగి వెంకటేశ్, శ్రీరాం నాయక్, కొండేరి రమేశ్, సాడిగే రాజేశ్వర్, సాల్గర్ రవీందర్, సిపతి లింగాగౌడ్ పాల్గొన్నారు.

దారుల్ అన్సార్ సొసైటీ చేయూత



తోపుడు బండి అందిస్తున్న సొసైటీ సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: పేదలకు తమవంతు సహకారం అందిస్తూ సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు దారుల్ అన్సార్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు హాఫిజ్ ఆరిఫ్‌ఖాన్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్‌కు చెందిన ఖయ్యూమ్ జీవనోపాధి కోసం తోపుడు బండిని ఏర్పాటు చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఆయన గురించి తెలుసుకొని సొసైటీ ద్వారా చేయూత అందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు హాఫిజ్ మోయిజ్, హాఫిజ్ అతాఉల్లాఖాన్, జావిద్, అజ్జు హుస్సేన్, రహీమ్, రిజ్వాన్, మగ్దూమ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



ఎన్నికైన సభ్యులు

కడెం: మండలంలోని ఎలగడప గ్రామ మేరు సంఘ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. మేరు సంఘం గ్రామ అధ్యక్షుడిగా రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా నన్నె నర్సయ్య, కోశాధికారిగా రాపర్తి సంతోష్, సభ్యులుగా గట్ల అశోక్, కర్నే శ్రీనివాస్, రాపర్తి లక్ష్మణ్, సత్తెన్న, రమణ, భూమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనతరం నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు.

పత్తి రైతుల పరేషాన్

- నెల రోజులుగా ఏకదాటిగా కురుస్తున్న వర్షాలు
- ఎదుగుదల నిలిచిన పంట
- కాత, పూత ఆలస్యం



తాంసి మండలంలోని కజ్జర్లలో ఎదుగుదల నిలిచిపోయిన పత్తి

ఇచ్చోడ: నెల రోజుల నుంచి ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో నియోజకవర్గ వ్యాప్తంగా పత్తి పంట భారీగా దెబ్బతింది. అగస్టులో ప్రారంభమైన వర్షాలు సెప్టెంబర్‌లో కూడా భారీగా కురవడంతో పంట ఎదుగుదల నిలిచిపోయింది. వానాకాలం సీజన్ ప్రారంభంలో ఇక్కడి రైతులు జూన్ 6 నుంచి పత్తి విత్తనాలు విత్తుకోవడం ప్రారంభించారు. జూలైలో వర్షాలు అనుకూలంగా కురవడంతో పత్తి ఎదుగదల కోసం రైతులు ఎరువులు, పురుగుల మందు పిచికారీ చేశారు. కొంత ఆశాజనకంగా ఉండడంతో రైతుల్లో ఆశలు పెరిగాయి. ఆగస్టులో భారీగా వర్షాలు కురవడంతో పత్తి ఎదుగుదల నిలిచిపోయింది. పత్తి విత్తుకున్న నాటి నుంచి 90 రోజుల్లో పత్తి పూత, కాత దశకు చేరుకుంటుంది. దాదాపుగా 90 రోజుల పూర్తవుతున్నా.. ఇప్పటి వరకు పూత, కాత లేదు. దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

2 లక్షల ఎకరాల్లో సాగు..

నియోజకవర్గ వ్యాప్తంగా 10 మండలాల్లో దాదాపుగా వానాకాలం సీజన్‌లో 2లక్షల్లో పత్తి సాగవుతోంది. వానాకాలం సీజన్‌లో ఇక్కడి రైతులు అత్యధికంగా పత్తి సాగు చేస్తుంటారు. గత రెండేళ్ల నుంచి సోయా సాగు విస్తీర్ణం తగ్గుతూ.. రావడంతో పత్తి సాగు మరింత పెరుగుతు వస్తోంది.

నీరు పడుతున్న పత్తి..

గత నెల రోజుల నుంచి కురుస్తున్న ఏకదాటి వర్షాలతో పత్తి పంటకు నీరుపడుతోంది. మదుగు భూముల్లో ఇప్పటికే పత్తి పంటలు నీటి పాలై, ఎర్రబడ్డాయి. పంట పొలాల్లో వ్యవసాయ పనులు సైతం ఆగిపోయాయి. దీంతో పత్తిలో గడ్డి విపరీతంగా పెరిగిపోతుంది. గడ్డి నివారణ కోసం పిచికారీ చేసేందుకు వరుణదేవుడు సమయం ఇవ్వక పోవడంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది.

నెల రోజులే టైం..

పత్తి పూత, కాతకు ఇంక నెల రోజుల టైం మాత్రం ఉంది. వానాకాలం సీజన్‌లో ఇక్కడి రైతులు బీటీ రకం పత్తి విత్తనాలు విత్తుకుంటారు. పత్తి విత్తనాలు 90 రోజుల్లో కాత పూతకు వస్తుంది. 120 రోజుల తర్వాత దాదాపుగా పూత, కాత రావడం అగిపోతుంది. నీటి సౌకర్యం ఉన్న వారు మాత్రమే 120 రోజుల తర్వాత యూరియా, పోటాష్ ఎరువులు వేసుకుంటారు. నియోజకవర్గంలో మెజార్టీ రైతులకు సాగు నీటి సౌకర్యం లేక పోవడం, వర్షాధారంపైనే ఆధారపడి పత్తి సాగు చేస్తున్నారు. ఈనెల రోజుల సమయం రైతులకు గోల్డన్ అవర్‌గా మారనుంది.

ఐదెకరాల్లో సాగు



ఈ వర్షాకాలం సీజనల్‌లో ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశాను. మొదట్లో పత్తి పంట ఆశాజనకంగా ఉంది. ప్రసుతం పత్తి పంట పెరుగుదల నిలిచిపోయింది. పత్తి ఎంత పెరుగుతే అంత కాత, పూత ఎక్కువ వస్తోంది. పెరుగుదల లేక పోవడం ఈ ఏడాది పత్తి రైతులకు గడ్డుకాలమే.

– రాథోడ్ రాందాస్, దేవుల్‌నాయక్ తండా, రైతు

నీరు పడుతోంది



గత నెల రోజుల నుంచి వర్షాలు కురవడంతో మదుగు భూముల్లో పంట నీరు పడుతోంది. భూములకు కావాల్సిన నీటి కన్న ఎక్కువ నీరు కావడంతో పత్తి ఎర్రగా మారుతుంది. ఎర్రగా మారిపోయిన పత్తి కాత, పూత రావడం కష్టమే. వారంలోగా వర్షాలు తగ్గిముఖం పడితే కానీ పత్తి పంటపై ఆశలు పెట్టుకోవడం కష్టమే.

– నిమ్మల సురేశ్‌రెడ్డి, అదేగామ(కె) రైతు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానిస్తున్న రవికిరణ్ యాదవ్, నాయకులు



రాజేందర్ దంపతులను సన్మానిస్తున్న కాలనీవాసులు

ఆదిలాబాద్‌రూరల్: ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న సోగల సుదర్శన్‌ను ఘనంగా సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మహాప్రజ్ఞ బుద్ధవిహార్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. కార్యక్రమానికి భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

- ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పీఎస్ హెచ్‌ఎంగా పదోన్నతి పొందిన నారకట్ల రాములు యాదవ్, సవ్వాయి ప్రకాష్ యాదవ్, స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన కాడిగిరి ప్రతిమ యాదవ్‌లను, టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనా రాజేందర్ యాదవ్‌లను శాలువాతో సత్కరించారు. నాయకులు రవికిరణ్ యాదవ్, హన్మాండ్లు, మంచాల మల్లయ్య, రాజు, భీమన్న, విజయ్‌బాబు, ప్రఫుల్ యాదవ్ పాల్గొన్నారు.

బోథ్: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మార లక్ష్మారెడ్డి దంపతులను మండలంలోని పొచ్చెర గ్రామంలో రెడ్డి రైతు సంఘం తరఫున ఆదివారం ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో ఆయన చేసిన విశేష కృషి, విద్యార్థులను తీర్చిదిద్దడంలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా అవార్డు లభించడం సంతోషకరమన్నారు. రెడ్డి రైతు సంఘం సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.

ఆదిలాబాద్‌టౌన్: కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన వోర్సా రాజేందర్ సేవలకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం అందుకున్నారు. కాలనీవాసుల ఆధ్వర్యంలో ఆదివారం రాజేందర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు కేమ శ్రీనివాస్, నెమ్మనివార్ సతీష్ రావు, సుభాష్ యాదవ్, రవి ప్రసాద్, నర్సింగ్ రావు, అఖిల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ మండల కేంద్రంలోని స్టార్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం అజయ్ పవార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాథోడ్ భీమ్రావు (రిటైర్డ్ ఈఈ), మెస్రం మనోహర్, ఆడే ప్రకాష్, సాడిగే రాజగోపాల్, ఉట్నూరు ఎంఈవో ఆశన్న, పవార్‌కృష్ణ, రాథోడ్ గణేష్, జాదవ్ రవీందర్, ఆడే జవేందర్, కుంర శ్రీనివాస్, బంకట్లాల్, పవర్ మోహన్, జాదవ్ రాజ్ కుమార్, జాదవ్ వీరేందర్, సంతోష్, మోతిరామ్ పాల్గొన్నారు.

సమాజ్ ఐక్యత కోసం కృషి చేద్దాం



మాట్లాడుతున్న మథుర సమాజ్ పెద్దలు

ఇంద్రవెల్లి: మథుర సమాజ్ ఐక్యత కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని మథుర సమాజ్ పెద్దలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయంలో 73 మథుర గ్రామాల పెద్దలు సమావేశమయ్యారు. సమాజ్ అభివృద్ధి, చైతన్యంపై చర్చించారు. అన్నిరంగాల్లో వెనుకబడి ఉందని, హక్కుల సాధన కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. అదే విధంగా త్వరలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించేందుకు తీర్మాణం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫకిర నాయక్, రంజిత్‌నాయక్, సర్దర్‌సింగ్ బామన్, నారాయణ్ సింగ్ పిప్రే, మంగల్‌సింగ్ కచ్‌కాడ్, భగ్వన్‌సింగ్ తగ్రే, బద్దుసింగ్ చోపడే, జైసింగ్ కాసవాత్ పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారుడికి సన్మానం



మహేందర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

నార్నూర్: ఉత్తరప్రదేశ్‌లో ఆగస్టు 31న జరిగిన 16వ జాతీయస్థాయి థాయ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో గాదిగూడ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన సిడం సోము, గౌతమిబాయి కుమారుడు సిడం మహేందర్ నిలిచారు. గోల్డ్ మెడల్ సాధించిన మహేందర్‌ను ఆదివారం గ్రామస్తులు, కుటుంబసభ్యులు, ఝరి రాయి సెంటర్ నాయకులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ.. ఆదివాసీలు గర్వించేలా మహేందర్ జాతీయస్థాయిలో బాక్సింగ్ పోటీలో రాణించడం సంతోషంగా ఉందన్నారు. యువకుడిని ఐటీడీఏ అధికారులు ప్రోత్సహించాలని కోరారు. గ్రామపటేల్ సిడం జంగు, ఝరి రాయిసెంటర్ సార్‌మేడి మండాడి దౌలత్ రావు, కొడప జాకు, మెస్రం శేఖర్, మెస్రం లింగు, సోయం మరోతి, పెందూరు సంతోష్, పుసం బాదిరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



బియ్యం అందిస్తున్న అరుణ్ కుమార్

బోథ్: పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం నూతన రేషన్‌కార్డులు పొందిన లబ్ధిదారులకు సొనాల మండల కేంద్రంలో సన్న బియ్యం అందించారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా సామాన్య ప్రజానీకాన్ని మోసం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల రమేశ్, గాజుల పోతన్న, చెట్లపల్లి అనిల్, పోశెట్టి, అమత్‌రావు పాటిల్, రాందాస్, మాధవరావు పటేల్, జ్ఞానేశ్వర్, చెట్లపల్లి సుధీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షమని, దాని పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని సొనాల మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి అన్నారు. సొనాల మండల కేంద్రంలో ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బాబోయ్ వీధికుక్కలు



బజార్‌హత్నూర్‌లో రోడ్డుపై కుక్కలు

బజార్‌హత్నూర్, నేరడిగొండ మండల కేంద్రాల్లో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోడ్లపై తిరుగుతూ.. వృద్ధులు, చిన్నపిల్లలపై దాడులు చేస్తూ.. ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. బైక్‌ల వెంట పడుతున్నాయి. రోజురోజుకూ కుక్కల బెడద అధికం అవుతున్నా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

– బజార్‌హత్నూర్/నేరడిగొండ



నేరడిగొండలో..

ధర్యవ్సింగ్ మహరాజ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: ధర్యవ్సింగ్ మహరాజ్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘనంగా సన్మానించారు. బజార్‌హత్నూర్ మండలంలోని మంజిరం తండాకు చెందిన మహరాజ్ ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసానికి రాగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ధర్మబోధకులు, ఆధ్యాత్మిక నాయకుల సన్నిధి సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నానక్ సింగ్, సాబ్లే సరిచంద్, సాబ్లే ప్రతాప్, సకారాం, జగదీష్ పాల్గొన్నారు.

గుంత తీశారు.. పూడ్చడం మరిచారు



జైనథ్ మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయం పక్కన ఉన్న ప్రధాన రోడ్డుపై గత నెల రోజుల కిందట గ్రామాల్లోకి వెళ్తున్న నల్లా పైపులు పగిలిపోవడంతో పూడిక తీశారు. కానీ నెలలు గడుస్తున్నా.. గుంతను మాత్రం పూడ్చలేదు. దీంతో అటువైపుగా వెళ్తున్న వాహనదారులకు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే గుంతను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు. – జైనథ్

గణనాథుడికి ఘన వీడ్కోలు



క్రేన్ ద్వారా నిమజ్జనం చేస్తున్న భక్తులు



నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



వినాయకుడి వద్ద 56 నైవేద్యాలు

సాత్నాల: మండలంలోని ఆయా గ్రామాలోట్ల వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. భోరజ్ మండలం పెన్‌గంగ పరీవాహక ప్రాంతంలో ఆదివారం భక్తులు ఉత్సాహంగా గణపయ్యను ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. డప్పుచప్పుళ్ల మధ్య, భక్తి గీతాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. వెళ్లిరా.. గణేశ అంటూ.. ప్రజలు ఘన వీడ్కోలు పలికారు.

వైభవంగా ఉత్సవాలు..

బోథ్: బోథ్ పట్టణంలోని హనుమాన్ గణేశ్ మండలి వద్ద వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 56 రకాల నైవేద్యాలు వినాయకుడికి సమర్పించారు. ఆటపాటలు, సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిళలు ఉత్సాహంగా పాల్గొని, తమ ఆటపాటలతో వేడుకలకు మరింత శోభ తీసుకొచ్చారు. మండలి సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో గణేషుడిని దర్శించుకున్నారు.

మన్నాపూర్‌కు దారి కష్టాలు



వంతెనపై కొట్టుకుపోయిన గ్రావెల్

బజార్‌హత్నూర్: మండలంలోని అటవీ ప్రాంతంలో గల మాన్నాపూర్ ఏర్పడి 70 ఏళ్లు గడుస్తున్నా.. ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు విద్యా, వైద్యానికి దూరమవుతున్నారు. వర్షాకాలం వచ్చింటే కనీసం నడవలేని పరిస్థితి. చెప్పులు చేతపట్టుకుని భూతాయి గ్రామం వరకు 8 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిందే. అత్యవసర సమయాల్లో, అనారోగ్యం భారిన పడినప్పుడు 108 అంబులెన్స్ రాని పరిస్థితి. ఎడ్లబండిపై భూతాయి వరకు తీసుకువెళ్లి అక్కడి నుంచి వాహనాల్లో తరలించాలి. దారి, వంతెన కష్టాల గురించి ఎంపీ గోడం నగేశ్‌కు విన్నవించగా.. తాత్కాలికంగా సిమెంటు పైపులు వేయించారు. కానీ ఇటీవల భారీ వర్షాలకు అవికూడా కొట్టుకుపోయాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా.. దారి కష్టాలు తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

జోగు రామన్న పరామర్శ

సాత్నాల: జైనథ్ మండలం కరింజ గ్రామానికి చెందిన బాగా బాయ్, భోరజ్ మండలం డోలార గ్రామానికి చెందిన గంగుబాయి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న ఆదివారం కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

అఖండ జ్యోతి సంపూర్ణ కార్యక్రమం



భజన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

నేరడిగొండ: మండలంలోని కుమారి గ్రామంలో గల శ్రీ గురుదేవ సేవా ఆశ్రమంలో అఖండ జ్యోతి సంపూర్ణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార పూజ, భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ అఖండ జ్యోతి కార్యక్రమం గ్రామ ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక ప్రేరణకు దోహదం చేస్తుందన్నారు. ఆశ్రమ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామ పెద్దలు, సేవాశ్రమ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.